## క్లుప్తంగా

### రేపు నర్మెటలో విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్‌డే

**జనగామ:** నర్మెట మండల కేంద్రం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఈ నెల12వ తేదీ విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార దినోత్సవం నిర్వహిచడం జరుగుతుందని ఎన్‌పీడీసీఎల్ డీఈ ఎం.లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నర్మెట, తరిగొప్పుల, రఘునాథపల్లి మండలాలకు చెందిన విద్యుత్ సమస్యలు ఉన్న వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందన్నారు.

### నేటినుంచి క్రికెట్ పోటీలు

**బచ్చన్నపేట:** లక్ష్మాపూర్‌లో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల జట్ల సభ్యులు ఈ క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. మొదటి బహుమతి రూ.15 వేలు, అలాగే రన్నరప్‌కు రూ.5వేలు అందించడం జరుగుతుందని చెప్పారు.

### ఉచిత వైద్యశిబిరం



**స్టేషన్‌ఘన్‌పూర్:** ఘన్‌పూర్, శివునిపల్లి లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని కోమటిగూడెం, బోయినిగూడెంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. అదేవిధంగా శరత్ కంటి ఆస్పత్రి వారి సహకారంతో 300 మందికి నేత్ర పరీక్షలు చేసి ఆపరేషన్లు అవసరమైన 15 మందిని వరంగల్‌కు తరలించారు. ఈ సందర్భంగా క్లబ్‌ల అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, అయిత సంతోష్ మాట్లాడుతూ సేవాభావంతో గ్రామాల్లో చేపట్టే వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడెల్లి అశోక్, లయన్స్‌క్లబ్ కార్యదర్శులు ఆమంచ మధుసూధన్, అనీల్, క్లబ్ బాధ్యులు విజయ్‌చందర్, ఎం.వెంకటేశ్వర్లు, సురేందర్, దస్తగిరి, వీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఆర్థికసాయం



**చిల్పూరు:** చిన్నపెండ్యాలకు చెందిన ఆకుల కుమారస్వామి ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. ఈక్రమంలో గ్రామానికి చెందిన శ్రీచైతన్య పరపతి సంఘం సభ్యులు రూ.84,660 నగదును మంగళవారం అందజేశారు. సంఘం అధ్యక్షుడు కుమారస్వామి, కోశాధికారి రాజన్‌బాబు, కార్యదర్శి సత్యనారాయణ, ఎల్లయ్య, యాదగిరి, భాస్కర్, కట్టమల్లు, రాజ మౌళి, భిక్షపతి, యాదగిరి, బుచ్చయ్య ఉన్నారు.

### ఎమ్మెల్యేకు వినతి

**లింగాలఘణపురం:** మండలంలోని అన్ని గ్రామాల్లో కురుమసంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజయ్యకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

**కళాశాల ఏర్పాటు చేయాలి..**

మండలానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ భిక్షపతి ఎమ్మెల్యే రాజయ్యకు వినతి పత్రం అందజేశారు. కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ సంపత్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు, నాగేందర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నాన్నారు.

**నూతన అధ్యక్షుడి నియామకం**

కిష్టగూడెం టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన స్థానంలో నూతన అధ్యక్షుడిగా కన్నెబోయిన రాంచందర్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే రాజయ్య నియామక పత్రం అందజేశారు.

**ఎమ్మెల్యేను కలిసిన నాయకులు**

**జఫర్‌గఢ్:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్యను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. భాస్కర్, నాగరాజు, శ్రీధర్, కుమారస్వామి ఉన్నారు.

**నిధులు మంజూరు చేయాలి..**

ఉప్పుగల్లులో నెలకొన్న విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి అదనపు నిధులు మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య నేతృత్వంలో ముదిరాజ్ కులస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్యకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు.

# ‘కంటి వెలుగు’ను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం/రఘునాథపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఈనెల 18 నుంచి చేపట్టనున్న రెండో విడత కంటివెలుగుపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులకు అవగాహన కల్పించేందుకు స్టేషన్‌ఘన్‌పూర్, లింగాలఘణపురం, రఘునాథపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం వేర్వేరుగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటి చూపు సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, 100 రోజుల్లో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేయాలనేది లక్ష్యమన్నారు. కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంపీపీలు కందుల రేఖగట్టయ్య, చిట్ల జయశ్రీ, వరలక్ష్మి, ఆర్‌డీఓ కృష్ణవేణి, జెడ్పీటీసీ మారపాక రవి, డీఎల్‌పీఓ వెంకటప్రసాద్, తహసీల్దార్‌లు పూల్‌సింగ్‌చౌహాన్, అంజయ్య, అన్వర్, ఎంపీడీఓలు హసీమ్, కృష్ణ, శివకృష్ణ, మల్లికార్జున్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శివకుమార్, వైద్యాధికారి కరుణాకర్‌రాజు, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, డీసీఓ కిరణ్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**దేవరుప్పుల :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటివెలుగు శిబిరాలను అనుబంధ యంత్రాంగం తోడ్పాటుతో విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జ్, డీఈఓ రాము సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సావిత్రి అధ్యక్షతన కంటివెలుగు అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

**జనగామ రూరల్:** కంటి వెలుగు విజయవంతానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. జనగామ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కంటివెలుగు అవగాహన సదస్సులో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ హసీం తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి టౌన్:** రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవతం చేయాలని పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకంతారావు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ పాల్‌సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కంటివెలుగు విజయవతానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఎంపీడీఓ అశోక్‌కుమార్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

**తరిగొప్పుల:** కంటి వెలుగుపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, వైద్యఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది కలసికట్టుగా పనిచేసి, కంటి వెలుగును విజయవంతం చేయాలని వైస్‌ఎంపీపీ ప్రమీల సంజీవ కోరారు. ఎంపీడీఓ జయరావు అధ్యక్షతన రైతు వేదిక ఆవరణలో కంటివెలుగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు ప్రత్యేక అధికారి నాగులు మాట్లాడారు.

**కంటి వెలుగుపై వీడియో కాన్ఫరెన్స్**

**బచ్చన్నపేట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కంటివెలుగు విజయవంతానికి పలు శాఖల అధికారుల విధులపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తహసీల్‌లో పలు శాఖల అధికారులు కాన్ఫరెన్స్‌లో పాల్గొని సలహాలు, సూచనలు తీసుకున్నారు. తహసీల్దార్ వినయలత, ఎంపీడీఓ రఘురామకృష్ణ, వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, ఏపీఎం మురహరి ఉన్నారు.

# నిర్దేశిత పనులకు క్యాలెండర్ దిక్సూచి



క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈఓ రాము తదితరులు

**జనగామ :** మానవ జీవన ప్రయాణంలో నిర్దేశిత పనులకు క్యాలెండర్ ఓ కీలక దిక్సూచి లాంటిదని జనగామ డీఈఓ కె.రాములు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కంచారు. ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు ములకనూరి శంకర్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో సీఎం కేసీఆర్ ప్రపంచ తెలుగు మహాసభలో పండితులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, పండితుల అప్ గ్రేడేషన్ జీఓలు 2, 3, 110 జీఓలపై ఉన్న స్టేను వెకేట్ చేయించి పండితులందరికీ ప్రమోషన్లు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సునీల్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు పోగుల కిషన్ ,మహిళా కార్యదర్శి, ఉపాధ్యక్షులు బానోతు కృష్ణ, కనుకుల రజిత, సాంస్కృతిక కార్యదర్శి బెజుగామ కళావతి, నాయకులు చెకిలం శ్రీనివాస్, కరుణశ్రీ , ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీకి ఏర్పాట్లు పూర్తి



మాట్లాడుతున్న మనోజ్‌రెడ్డి

**చిల్పూరు:** మల్కాపూర్‌లో బుధవారం నుంచి డాక్టర్ రాజన్న యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం సాయంత్రం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటలకు పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిర్వాహకులు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ సరితబాలరాజు, ఎంపీటీసీ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్, నాయకులు వెన్నం మాధవరెడ్డి, మంతెన రాజు, అలుగు అశోక్, గాలి ప్రవీన్‌లు పాల్గొన్నారు.

# అక్రమాలపై విచారణ చేపట్టాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

**జనగామ:** జిల్లాలోని జఫర్‌గఢ్ మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ జఫర్‌గఢ్ పంచాయతీలో జరిగిన అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు దివ్యాంగులైన వార్డు సభ్యులు, సీపీఎం నాయకులు అదనపు కలెక్టర్ వద్దకు వెళ్తే పట్టించుకోలేదన్నారు. అంతే కాకుండా తమపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సీఎస్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేస్తామని, దీనిపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యకు వినతి పత్రం అందించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్, నాయకులు బొట్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు పొత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, చందు, గణేష్, సందీప్, ధర్మభిక్షం, నాగరాజు, సురేష్, గణేష్, లింగం, అంజమ్మ పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి



బచ్చన్నపేట: వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కృష్ణమూర్తి తదితరులు

**బచ్చన్నపేట:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఈ నెల 13, 14 తేదీలలో ఈ మహా సభలను నిర్వహిస్తారని ఈ సభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు. నాయకులు కనుకయ్య, వెంకటేష్, నవీన్‌కుమార్, చంద్రకళ, శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.

**జఫర్‌గఢ్:** ఈ నెల 13, 14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని మన్నెగూడ సాగర్ రోడ్‌లో బీఎంఆర్ శారద కన్వెన్షన్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం బాధ్యులు, ఉపాధ్యాయులు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొప్పుల రాజు, భానుప్రకాశ్, శ్రీనివాస్, కృష్ణమోహన్, యశ్వంత్, కుమార్, రవి, బాలాజీ పాల్గొన్నారు.

# న్యాయం జరిగే వరకు పోరాటం

**చిల్పూరు:** గుడిసె వాసులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకుడు ఎన్నకూస కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాజవరంలోని సర్వే నంబరు 79లో 14 ఎకారల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాల కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇటీవల దళితులు, నిరుపేదలు ఎర్ర జెండాలను పాతారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రైవేట్‌గా స్థల సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విమలకు సమాచారం అందింది. వెంటనే ఎస్సైకి సమాచారం ఇవ్వగా ఎస్సై వినయ్‌కుమార్, ఆర్‌ఐ కల్వల శ్రీనివాస్ అక్కడికి చేరుకున్నారు. అధికారుల అనుమతి లేకుండా ప్రైవేట్‌గా సర్వే చేస్తే చెల్లదని వెంటనే ఖాళీ చేసి వెళ్లాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా అధికారులతో మాట్లాడాలే తప్ప ప్రభుత్వ భూముల్లోకి అనుమతిలేకుండా వస్తే చట్ట రీత్యా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ప్రశాంత్, లచ్చమ్మ, అనిత, ఉష, విష్ణు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష విధానం మార్చాలి



**జనగామ రూరల్:** పదో తరగతి పరీక్ష విధానాన్ని మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సందీప్, ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు పదో తరగతి పరీక్షల విధానంపై వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా అనంతరం మొదటిసారి పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల మానసిక పరిస్థితులను గమనించి చాయిస్ ప్రశ్నలు పెంచాలని, వ్యాసరూప ప్రశ్నలుసెక్షన్ల వారిగా చేయాలని, పరీక్షలు రోజు విడిచి రోజు నిర్వహించాలని కోరారు. ఆరు పేపర్లరు చేయడం ఆహ్వానించ దగ్గ విషయమన్నారు.

# ఆలేటి ఎల్లవ్వ జాతర పనులు ప్రారంభం



ఆలయం వద్ద నిర్మిస్తున్న మెట్లు

**పాలకుర్తి:** మండలంలోని బమ్మెర శివారులో సంక్రాంతి పండుగ మరుసటి రోజు జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతర పనులను మంగళవారం సర్పంచ్ జలగం నాగభూషణం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆలయ సమీపంలో చెరువు కట్టకు మెట్లును నిర్మిస్తున్నామని చెప్పారు. జాతర విజయవతం కోసం పార్టీలకతీతంగా అందరూ సహకరించి విజయతం చేయాలని కోరారు. ఆయన వెంట రాపాక సత్యనారాయణ, బత్తిని గోపాల్ పాల్గొన్నారు.

# మేస్త్రీలకు సబ్సిడీ రుణాలు అందించాలి



ర్యాలీలో పాల్గొన్న సంఘం నాయకులు

**పాలకుర్తి టౌన్:** టైల్స్, మార్బుల్స్ గ్రానైట్ మేస్త్రీలకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించాలని శ్రీబమ్మెర పోతన అసోసియేషన్ మండల అధ్యక్షుడు బానోత్ మోతీలాల్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో గుడివాడ చౌరస్తా నుంచి ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోతీలాల్ మాట్లాడుతూ మార్బుల్, గ్రానైట్ మేస్త్రీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల కార్యదర్శి ఉపేందర్, ఉపాధ్యక్షుడు యాకయ్య, కోశాధికారి చొప్పరి మహేష్, నాగరాజు, చంద్రం, శ్రీను, హుస్సేన్, భగత్, ఖాసీం, ముఖేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అకౌంట్లను హోల్డ్‌లోనుంచి తొలగించాలి

**లింగాలఘణపురం:** రైతుల బ్యాంక్ అకౌంట్లను హోల్డ్‌లోనుంచి తొలగించి రైతుబంధు తీసుకొనే విధంగా చూడాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతుల రుణమాఫీని వెంటనే చేయాలని, బ్యాంకుల్లో రైతుబంధు డబ్బులు ఇవ్వడంలేదని, పెట్టుబడుల కాలం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా పంట రుణమాఫీ చేయకుండా తాత్సారం చేయడంతో రైతుల అకౌంట్లను బ్యాంకర్లు హోల్డ్‌లో పెడుతున్నారని, దీంతో రైతుబంధు పథకంలో వచ్చిన డబ్బులు కూడ తీసుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకర్లు రైతుబంధు డబ్బులను రైతులకు వెంటనే చెల్లించాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**పాలకుర్తి టౌన్:** మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వీరశైవ లింగయత్ సమన్వయ సమితి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బక్కెర సిద్దప్ప, ప్రధాన కార్యదర్శి పట్వారి గంగన్న, ఉమెంతుల ఏలప్ప, కుమారస్వామి, శేఖర్, వీరేశం, మల్లేషం, శంకరయ్య, డీవీఆర్‌శర్మ, సునీల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్‌లో ‘బాలయేసు’ ప్రతిభ



నిర్మల్‌లో ఎగ్జిబిషన్‌లో బాలయేసు విద్యార్థులు

**దేవరుప్పుల:** మండల కేంద్రంలోని బాలయేసు హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని తమ ప్రతిభ కనబర్చినట్టు కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. గైడ్ టీచర్ మధన్‌మోహన్ పర్యవేక్షణలో ఇటీవల జిల్లాలో ప్రతిభ కనబర్చిన కె.ఝాన్సీబాయి మాటలను బ్రెయిలీ లిపిలోకి మార్చడం, పి.శివగణేష్ మొబైల్ ఫోన్‌తో కంప్యూటర్‌ను ఆన్‌ఆఫ్ చేసే విధానంపై ప్రదర్శనలు ఇచ్చినట్టు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు బహుళ ప్రయోజనాలు చేకూర్చే విధానంగా ఉన్నట్టు అక్కడి నిర్వహకులు ప్రశంసించినట్టు తెలిపారు.

# పాలకుల మోసాన్ని ఎండగడతాం..



జనగామ రూరల్: సభకు తరలివెళ్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు

**జనగామ రూరల్:** అధికార పార్టీ ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసాలకు పాల్పడుతుందని, పాలకుల మోసాలను ఎండగడుతామని ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం నుంచి బెంగళూరులో జరిగే సభకు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి రైలులో తరలి వెళ్లారు. జిల్లా కోకన్వీనర్ ఇసుముల అనిల్, శ్రావణ్‌కుమార్, కంతి రాము, బాబు, రమేష్, మనోజ్, రాజు పాల్గొన్నారు.

**సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**బచ్చన్నపేట:** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని జాతీయ స్థాయిలో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి నిర్వహించే సభకు మండల కేంద్రం నుంచి పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు రైలులో మంగళవారం తరలివెళ్లారు. బెంగళూరులో నేడు (బుధవారం) అంబేద్కర్ భవనం ముట్టడికి అనుబంధ సంఘాల నాయకులతో కలిసి తరలివెళ్లారు. జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్, కర్రె కమలాకర్, సాయి, శివ, రాములు, నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**స్టేషన్‌ఘన్‌పూర్:** మండలంలోని నమిలిగొండ శివారులో ఉన్న టీఎస్ మోడల్‌స్కూల్‌లో ప్రవేశాల కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతితో పాటు 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, ఫిబ్రవరి 15 చివరి తేదీగా నిర్ణయించారన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, ఓసీ విద్యార్థులకు ఫీజు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్ వారికి ఫీజు రూ.125 అని తెలిపారు. పూర్తి వివరాల కోసం 99088 44699 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**దేవరుప్పుల:** మండలంలోని చిన్నమడూరు హైస్కూల్‌కు చెందిన 2005-06 పదో తరగతి పూర్వ విద్యార్థులు జనగామ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర ఘట్టాలను నెమరు వేసుకొని ఆయా విద్యార్థులు జీవనస్థితిగతులను పంచుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నర్సింహులు, భగవాన్ రెడ్డి, లలితను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దర్గయ్య, జి.కుమార్, పరమేష్, భారతి, వనజ, స్వప్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తోడ్పడాలి



విద్యార్థిని బడిలో చేర్పిస్తున్న సీఆర్పీ, ఐఆర్పీ

**జఫర్‌గఢ్:** బడిబయట ఉన్న బడిఈడు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాడలని నోడల్ అధికారి ఎండి పర్వేజ్ కోరారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బడి బయట ఉన్న ఇద్దరు బడి ఈడు పిల్లలను మంగళవారం బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం గణేష్‌రెడ్డి, స్వామి, లక్ష్మణ్‌తెసావటే తదితరులు పాల్గొన్నారు.

## పనులకు శంకుస్థాపన

**చిల్పూరు:** గ్రామాల్లో సీసీ రోడ్లు వేయిస్తామని సర్పంచ్ పుట్ట అంజనీరవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో మంగళవారం గ్రామ పంచాయతీ నిధులతో 5,6 వార్డుల్లో చేపట్టిన పనులను సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ సాదం నర్సింహులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు రమేష్, వెంకటస్వామి, పోలు సంపత్, దాసరి సాంబరాజు, మూడిక సాంబరాజు, సాదం విష్ణువర్ధన్, ఎర్రబెల్లి ఆనందం, రవి, యాదగిరి, లింగయ్య, హనుమాన్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు సంఘటితం కావాలి



సదస్సులో మాట్లాడుతున్న ఐలయ్య

**రఘునాథపల్లి:** భవన నిర్మాణ రంగాల కార్మికులు తమ హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని రాష్ట్ర భవన నిర్మాణ రంగాల వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల ఐలయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్‌బీబీ ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ రంగాల కార్మికుల రెండో రోజు శిక్షణ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన శ్రామిక రాజ్యం కోసం కార్మికులు ఐక్యమత్యం చాటాలన్నారు. భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, 50 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సులో రాష్ట్ర నాయకులు ఉప్పు సాయికుమార్, కుమారస్వామి, రాసమల్ల కొమురయ్య, తాటికొండ మధు, వీరనర్సింహులు, ఎండీ అజిముద్దిన్, యాదగిరి, రాజు, ఐలేష్, సంపత్, శంకర్, రవి, భిక్షపతి, వెంకటస్వామి, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.